చెన్నై | మంగళవారం |
నవంబర్ | 20 | 2018
సాక్షి

# వృద్ధురాలికి అరుదైన శస్త్రచికిత్స



సమావేశంలో పాల్గొన్న వైద్యులు డాక్టర్ మురళీధరన్, భూపతి

టీ.నగర్: చెన్నై పోరూరు శ్రీరామ చంద్ర ఆస్పత్రి వైద్యులు 79 ఏళ్ల వృద్ధురాలికి ఏకకాలంలో టీఏవీఆర్ చికిత్సలతో గుండె వ్యాధిని నయం చేశారు. దీనికి సంబంధించి సోమవారం ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ మురళీధరన్, భూపతి, వినోద్, పెరియసామి పాల్గొన్నారు. డాక్టర్ మురళీధరన్ మాట్లాడుతూ 79 ఏళ్ల వృద్ధురాలు ఒకరు డయాబెటిక్ హైపర్‌టెన్షన్‌తో తీవ్రమైన గుండె వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించి ఆమెకు టీఏవీఆర్ చికిత్సతో నయం చేసినట్లు తెలిపారు. ఇది దక్షిణ భారతదేశంలో విజయవంతంగా జరిపిన చికిత్సగా పేర్కొన్నారు. వృద్ధురాలు ముఖ్యమైన వాల్వు సమస్య, గుండెకు వెళ్లే ముఖ్యమైన రక్తనాళంలో అడ్డంకి (బ్లాక్)తో అవస్థలు పడుతూ వచ్చిందన్నారు. ఇంతవరకు వీటికి శస్త్రచికిత్స మాత్రమే పరిష్కారంగా ఉండేదని, ఈ శస్త్రచికిత్స వైద్యులకు పెద్ద సవాలుగా పరిణమిస్తూ వచ్చినట్లు తెలిపారు. అయితే తమ ఆస్పత్రిలో మొట్టమొదటిసారిగా పేషెంట్ తొడలో ఉన్న రక్తనాళంలో కీహోల్ శస్త్రచికిత్సతో అడ్డంకిని తొలగించామని, అదే సమయంలో ఒక కొత్త వాల్వును అమర్చి చరిత్ర సృష్టించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం పేషెంట్ కోలుకుని ఇంటికి డిశ్చార్జ్ అయినట్లు పేర్కొన్నారు.